విద్యుత్ చార్జీల పెంపును అడ్డుకున్నది బీఆర్ఎస్సే

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

అయిజ : కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ శ్రేణులు

అయిజ, అక్టోబర్ 30 : పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ చేపట్టిన విద్యుత్ సంస్కరణలతోనే తెలంగాణ రాష్ట్రానికి వెలుగులు అందుతున్నాయని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల పోరాటంతోనే రాష్ట్ర ప్రభుత్వ ఈఆర్సీ ప్రజలపై రూ.18,500 కోట్ల విద్యుత్ చార్జీల పెంపు ముప్పును తప్పించిందన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని ఉత్తనూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ చిత్రపటాలకు క్షీరా భిషేకం నిర్వహించి సంబురాలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై మోయలేని విద్యుత్ భారం మోపేందుకు సిద్ధమవుతుండగా అడ్డుకొని ప్రజలపై చార్జీల భారం పడకుండా ముందస్తుగా ఈఆర్సీకి పూర్తి వివరాలతో చర్చించి చార్జీల పెంపును అడ్డు కొని బీఆర్ఎస్ విజయం సాధించిందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్నడూ విద్యుత్ చార్జీలను పెంచలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన పది నెలల్లోనే రూ.18,500 కోట్ల భారం మోపేందుకు ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. ఈ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా ప్రధాన ప్రతిపక్షంగా బహిరంగ విచారణలో పాల్గొని విద్యుత్ నియంత్రణ మండలిని ఒప్పించి విద్యుత్ భారాన్ని తగ్గించిన ఘనత బీఆర్ఎస్‌దే అన్నారు. బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే ఈఆర్సీ విద్యుత్ చార్జీల పెంపును తిరస్కరించిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, నాయకులు శివకుమార్, రంగు మద్దిలేటి, వీరేశ్, మత్తాలి, కృష్ణ, మహేశ్‌గౌడ్, రాజు, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ గ్యారెంటీ ఇస్తేనే కేటాయింపులు

- కలెక్టర్ సంతోష్

గద్వాల, అక్టోబర్ 30 : రైస్ మిల్లర్లు వానకాలం సీజన్ ధాన్యం కొనుగోలు చేయాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారెంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్‌ను పౌరసరఫరాల కార్పొరేషన్‌కు అందజేయాలని కలెక్టర్ సంతోష్ తెలిపారు. కలెక్టరేట్‌లో వరి ధాన్యం కొను గోలుపై మిల్లర్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొను గోలు చేయాలంటే మిల్లర్లు ఖచ్చితంగా బ్యాంక్ గ్యారెంటీలు అందజేయాల్సి ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం మిల్లర్లను నాలుగు రకాలుగా విభజించినట్లు తెలిపారు. అందులో గతంలో ఎలాంటి బకాయిలు లేని మిల్లర్లు 10శాతం గ్యారెంటీ లేదా 25శాతం సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. రెండో రకం మిల్లర్లు గత బకాయిలతో పాటు పెనాల్టీ ఉన్న వారు 25శాతం బ్యాంక్ గ్యారెంటీ లేదా 25శాతం సెక్యూరిటీ డిపాజిట్ అందించాలన్నారు. మూడో రకం మిల్లర్లు 100 శాతం బకాయిలు చెల్లించాలన్నారు. 25 శాతం పెనాల్టీ పెండింగ్ ఉన్న వారు 25 శాతం పెనాల్టీ లేదా బ్యాంక్ గ్యారెంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే నాలుగో రకం మిల్లర్లకు ధాన్యం కేటాయించడం లేదని కలెక్టర్ తెలిపారు. రైస్‌మిల్లర్ల అసోషియేషన్ అభ్యర్థన మేరకు మిల్లర్లకు అదనపు మిల్లింగ్ చార్జీలు అందజేస్తున్నామన్నారు. దొడ్డు రకం ధాన్యానికి క్వింటాకు రూ.30, సన్న రకం ధాన్యానికి రూ.40 చొప్పున అదనపు మిల్లింగ్ చార్జీలు అందజేస్తారని తెలిపారు. మిల్లర్లకు కేటాయించగా మిగిలిన ధాన్యాన్ని గోదాంల్లో భద్రపరుస్తామని తెలిపారు. మిల్లర్లు ధాన్యం కొను గోలుకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ధాన్యాన్ని సేకరించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, సివిల్ సప్లయ్ అధికారులు విమల, స్వామికుమార్ రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

పేదింటి ఆడపిల్లలకు అండగా ప్రభుత్వం

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, అక్టోబర్ 30 : పేదింటి ఆడపిల్లలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తున్నదని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. జిల్లాకేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో గట్టు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 340మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను బుధవారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్షరాస్యతలో వెనుక బడిన గట్టు మండలాన్ని అక్షరాస్యత పెంచడానికి కృషి చేశానని చెప్పారు. అందులో భాగంగానే ఈ ఏడాది గట్టు మండలం నుంచి పలువురు విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధించారన్నారు. ప్రభుత్వం అందించే ఈ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, పీఏసీసీఎస్ చైర్మన్ వెంకటేశ్, నాయకులు బండారి భాస్కర్, గడ్డంకృష్ణారెడ్డి, రామ గౌడ్, రామకృష్ణారెడ్డి, రమేశ్‌నాయుడు, విజయ్‌కుమార్, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలు కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వేస్లి

అమరచింత, అక్టోబర్ 30 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజల దృష్టిని మరల్చేందుకు పీఎం నరేంద్రమోదీ ప్రజల మధ్య మతాల చిచ్చు రేపుతుంటే, సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రా, మూసీ అంటూ ప్రజలను తప్పదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని తెలంగాణ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్‌వేస్లి, జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ విమర్శించారు. మండలంలోని మస్తీపూర్ క్రాస్‌రోడ్డు సమీపంలో ఉన్న మినీ ఫంక్షన్‌హాల్లో బుధవారం నిర్వహించిన సీపీఎం మండల మూడో మహాసభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికల హామీల అమలు కోసం క్షేత్రస్థాయిలో ఉద్యమాలను చేపట్టేందుకు న్యాయకత్వం కార్యాచరణ రూపొందిస్తుందని, అందుకు సీపీఎం కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గోపి, మహాసభకు డివిజన్ నాయకులు మహిమూద్ నాయకులు ఆజయ్, రమేశ్, వెంకటేశ్ బుచ్చన్న ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, LAMBADI PANDUNAIK, R/o. 4-42, Kothapally Thanda, Madour Mandal, Mahabubnagar-509 411, TS. Changed My Name as VISLAVATH PANDU NAIK, S/o. Hajya Naik.

NT-334534

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- జెడ్పీ సీఈవో యాదయ్య

గోపాల్‌పేట, అక్టోబర్ 30 : సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని వనపర్తి జెడ్పీసీఈవో యాదయ్య అన్నారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, అంగన్‌వాడీలకు సమగ్ర కుటుంబ సర్వేపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో నవంబర్ 6నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తారని, ఇందుకోసం టీంలుగా ఎన్యుమరేటర్లను నియమించి, సర్వేపై వారికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్‌నాయక్, తాసీల్దార్ తిలక్ కుమార్‌రెడ్డి, ఏఎస్‌వో జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

రేవల్లి మండలంలో..

రేవల్లి, అక్టోబర్ 30 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సమగ్ర కుటుంబ సర్వేపై శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి జెడ్పీ సీఈవో యాదయ్య హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో నర్సింహారెడ్డి, తాసీల్దార్ లక్ష్మీదేవి, ఎంపీఎస్‌వో రవి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేపై శిక్షణ

మల్దకల్, అక్టోబర్ 30 : ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జోగులాంబ గద్వాల జెడ్పీసీఈవో కాంతమ్మ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో ఇంటింటి సర్వేపై బుధవారం అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో , ట్రైనర్ రఘు మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ వివరాలను పూర్తిగా తెలుసుకొని నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సర్వేకు గానూ ఉపాధ్యాయులు కూడా తమ వంతు సహాయ సహకారాలను అందిస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ఎంఈవో సురేశ్, ఏపీవో సుజాత, ఏవో రాజశేఖర్, సూపరింటెండెంట్ నర్సన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్యప్రకాశ్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, ఏపీవో పాల్గొన్నారు.

అమరచింత మండలంలో..

అమరచింత, అక్టోబర్ 30 : వచ్చే నెల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని డీపీవో సురేశ్‌కుమార్, తాసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమగ్ర కుటుంబ సర్వేపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీవో నర్సింహయ్య, ఏపీఎం శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు ఉన్నారు.

పారదర్శకంగా నిర్వహించాలి

అయిజ, అక్టోబర్ 30 : ఇంటింటి కులగణన సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీవో వెంకటయ్య ఎన్యూమలేటర్లను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇంటింటి సర్వే చేపట్టనున్న ఎన్యూమ తేర్లకు కులగణన సర్వేపై శిక్షణ ఇచ్చారు. ఇంటింటి సర్వేలో ఎన్యూమలేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబంలోని సభ్యుల వివరాలు, భూమి వివరాలు, విద్య, కులం వంటి వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. గ్రామాల్లోని వార్డుల వారీగా లిస్టులను కూలంకుశంగా తెలుసుకుని సర్వే చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో శిక్షకులు రాజేంద్ర, రవీంద్ర, రాజేశ్, లాల్‌నాయక్ పాల్గొన్నారు.



మల్దకల్‌లో మాట్లాడుతున్న సీఈవో కాంతమ్మ

సమర్థవంతంగా నిర్వహించాలి

ఆత్మకూరు, అక్టోబర్ 30: సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ఇతర అన్ని అంశాలపై ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మండలంలో సమర్థవంతంగా నిర్వహించాలని తాసీల్దార్ షేక్ చాంద్‌పాషా అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, మహిళా సంఘం వీవోఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఇంటింటి సర్వే చేయడంలో వారందరికీ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, ఎంఈవో బాలరాజు, ఎంపీవో శ్రీరాంరెడ్డి , కార్యదర్శులు, అంగన్‌వాడీలు, ఆశ వర్కర్లు, టీఏ పాల్గొన్నారు.

కేటీదొడ్డి మండలంలో..

కేటీదొడ్డి, అక్టోబర్ 30 : నవంబర్‌లో మొదలయ్యే ఇంటింటి కుటుంబ సర్వేను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఎంపీడీవో కృష్ణమోహన్ సూచించారు. మండలకేంద్రంలోని రైతువేదికలో అధికారులకు సమావేశం నిర్వహించి, సర్వేపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులసర్వే ఇలా సుమారు 56 ప్రశ్నలు ఉంటాయని వాటన్నిటికి ప్రజలతో సమాధానం రాబట్టి, ఫామ్‌ని నింపాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఏపీవో అనిల్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అమరచింతలో మాట్లాడుతున్న డీపీవో సురేశ్‌కుమార్

గోపాల్‌పేటలో సమగ్ర ఇంటింటి సర్వేపై వివరిస్తున్న జెడ్పీ సీఈవో యాదయ్య

పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, అక్టోబర్ 30 : సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తాసీల్దార్ సరస్వతి, ఎంపీడీవో సద్గుణ సూచించారు. మండలకేంద్రంలోని రైతువేదికలో బుధవారం సమగ్ర కుటుంబ సర్వేపై పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీలు, బుక్ కీపర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందస్తుగానే గ్రామాల్లో టాం టాం వేసి కుటుంబంలోని అందరి ఆధార్‌కార్డులు, పట్టాదార్ పాస్‌పుస్తకాలు వద్ద ఉంచుకునేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీలు, బుక్ కీపర్లు ఉన్నారు.

కులగణన సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

పాన్‌గల్, అక్టోబర్ 30: ఇంటింటికీ తిరిగి కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో గోపాల్‌రావు, తాసీల్దార్ సత్యనారాయణరెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలతో కులగణన సర్వేపై బుధవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా చేపట్టేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. సర్వేకు ఆధార్, రేషన్‌కార్డు, ధరణిపాస్ బుక్ సిద్ధంగా ఉంచుకునేలా టాంటాం వేయించాలని కోరారు. సమావేశంలో ఎంపీవో రఘురాములు, డీటీ అశోక్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చట్టం ఎవరి చుట్టం కాదు..

- డీఎస్పీ సత్యనారాయణ

గద్వాల అర్బన్, అక్టోబర్ 30 : చట్టం ఎవరికి చుట్టం కాదని తప్పు చేసిన వ్యక్తి ఎంతటి వారైనా వారిని పట్టు కొని కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ సత్యనారాయణ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. మల్దకల్ మండలంలోని బిజ్వారం గ్రామానికి చెందిన రాజేశ్వరి(16) జిల్లా కేంద్రంలోని బండ్ల రాజశేఖర్‌రెడ్డి ఇంట్లో పని మనిషిగా చేస్తున్న క్రమంలో బాలికపై దొంగతనం మోపడంతో ఈ మధ్యనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందింది. బాలిక మృతికి కారకులైన బండ్ల రాజశేఖర్ రెడ్డిపై కేసు నమోదు చేశాం. అయితే బండ్ల రాజశేఖర్ రెడ్డి పరారీలో ఉన్నారని. ఆయనను పట్టుకోవడానికి 4 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. రాజశేఖర్ రెడ్డి కోసం ఇప్పటికే కొంతమందిని విచారించి వారి వద్ద నుంచి సమాచారం తీసుకున్నామని అతడిని త్వరలో పట్టుకుంటామని తెలిపారు. బండ్ల రాజశేఖర్ రెడ్డిని పోలీసులు పట్టుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు అసత్య ఆరోపణలతో సామజిక మాధ్యమాల్లో వస్తున్న విషయాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వ్యక్తిని కాపాడేందుకు పోలీస్ శాఖ పని చేయదని, బాధితులకు అండగా ఉంటూ వారికి రక్షణగా నిలుస్తుందని వివరించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గద్వాల అర్బన్,అక్టోబర్ 30 : ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను గద్వాల రూరల్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ కథనం మేరకు..ఎర్రవల్లి నుంచి గద్వాల మండలంలోని వివిధ గ్రామాలకు తరలిస్తున్న క్రమంలో విశ్వసనీయ సమాచారం మేరకు పూడురు, వీరాపురం గ్రామల మధ్యన ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. అనంతరం ట్రాక్టర్‌ను సీజ్ చేసి ఇసుకను తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ధరూర్ మండలంలో..

ధరూర్, అక్టోబర్ 30 : ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను ధరూర్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ధరూర్ ఎస్సై అబ్దుల్ షుకుర్ కథనం ప్రకారం బుధవారం తెల్లవారు జామున గద్వాల మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎర్రవల్లి మండలంలో..

ఎర్రవల్లి చౌరస్తా, అక్టోబర్ 30 : ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం బుధవారం తెల్లవారు జామున 3:30 గంటల సమయంలో బీచుపల్లి నుంచి ఎర్రవల్లికి ట్రాక్టర్‌లో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా ట్రాక్టర్‌ను పట్టు కొని పోలీస్‌స్టేషన్ తరలించారు. అనంతరం డ్రైవర్ ఆంజనేయులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు. అదేవిధంగా జయశంకర్ భూపాలపల్లి నుంచి గద్వాలకు లారీలో పరిమితికి మించి ఇసుకను తరలిస్తుండగా ఇటిక్యాల పోలీసులు పట్టు కొని లారీని మైనింగ్ అధికారులకు అప్పగించారు.

అనారోగ్యంతో 'నమస్తే' రిపోర్టర్ మృతి

శ్రీనివాస్ (ఫైల్)

మదనాపురం, అక్టోబర్ 30 : అనారోగ్యంతో 'నమస్తే తెలంగాణ' రిపోర్టర్, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ బుధవారం మృతి చెందారు. దాదాపు 30ఏండ్లుగా వివిధ పత్రికల్లో పనిచేసి.. నాలుగేండ్ల కిందట నమస్తే తెలంగాణ దినపత్రికలో వనపర్తి జిల్లా కొత్తకోట మండలం విలేకరిగా విధుల్లో చేరారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బుధవారం కొత్తకోటలో మరణించారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామంలో గురువారం 10గంటలకు అంత్యక్రియలను నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా, శ్రీనివాస్ మృతిపై నమస్తే తెలంగాణ యూనిట్ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మాజీ ఎంపీపీ గుంత మౌనికమల్లేశ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకే శివిశ్వేశ్వర్, సీడీసీ మాజీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, కౌన్సిలర్లు కొండారెడ్డి, రాములుయాదవ్, నాగన్న, సంధ్యారవీందర్, బీఆర్ఎస్ నాయకులు ప్రశాంత్, శ్రీనూజీ, అద్వాని తదితరులు శ్రీనివాస్ భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అయితే, శ్రీనివాస్ మృతిపై మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి విచారం వ్యక్తం చేస్తూ.. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆల సూచనమేరకు శ్రీనివాస్ అంత్యక్రియల నిమిత్తం రూ.35 వేలను బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు.

కొనుగోలు కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలి

వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, అక్టోబర్ 30 : జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న వరిధాన్యం కొను గోలు కేంద్రాల నుంచి నేరుగా కేటాయించిన మిల్లులు, గోదాంలకు మాత్రమే వెళ్లేవిధంగా, కొను గోలు కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ధాన్యం కొను గోలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి కొను గోలు కేంద్రానికి ఒక నిర్దిష్టమైన గుర్తింపు సంఖ్య ఇవ్వాలని అదేవిధంగా కొను గోలు కేంద్రంలో వచ్చిన ధాన్యపు బస్తాలపై గుర్తింపు సంఖ్య ముద్ర వేయాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ ద్వారా కొను గోలు కేంద్రం నుంచి కేటాయించిన మిల్లు, గోదాంలకు మాత్రమే ధాన్యం తరలించాలని, అలా కాకుండా ఇష్టం వచ్చిన మిల్లుకు ధాన్యం తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

మౌలిక వసతుల కల్పించేందుకు కృషి చేస్తా.

జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు డైరెక్టర్ అండ్ చీఫ్ ఇంజినీర్ వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఇంజినీరింగ్ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. కళాశాల అభివృద్ధికి వంద కోట్లు పరిపాలన ఉత్తర్వులు మంజూరు అయినప్పటికీ నిధులు ఇంకా విడుదల కాలేదని, సరైన నిధులు లేక విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించలేకపోతున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర ఫైల్ వివరాలు ఇవ్వాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుతో పాటు మౌలిక వసతుల కల్పనలో కృషి చేస్తానని చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, జి.వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డీఏవో గోవిం డ్నాయక్, మార్కెటింగ్ శాఖ అధికారి స్వరణ్‌సింగ్, డీఎం ఇర్ఫాన్, డీపీఎం అరుణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్‌వీఎస్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ రామ్‌నరేశ్, అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

క్రీడల్లో పుల్లూరు గురుకుల విద్యార్థినుల ప్రతిభ

అయిజ, అక్టోబర్ 30 : మహ బూబ్‌నగర్ జోనల్ స్థాయిలో అండర్ -14, అండర్ -19 విభాగాల్లో జరిగిన క్రీడల్లో ఉండవెల్లి మండలంలోని పుల్లూరు గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపిక య్యారు. ఈ నెల 27నుంచి 29వ తేదీ వరకు నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల/కళాశాల ఆవరణలో జరిగిన క్రీడల్లో పుల్లూరు విద్యార్థులు చక్కటి ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ దేవానందం తెలిపారు. అండర్ - 19 విభాగం ఖోఖో పోటీలో శ్రీవాణి, కల్పన, మమత, గాయిత్రి, పూజిత, అమ్ములు, తేజస్విని, ప్రియాంక మొదటి స్థానంలో నిలిచారు. అథ్లెటిక్స్ అండర్ - 19 విభాగంలో 400,800 మీటర్ల పరుగు పందెంలో గాయిత్రి, 3కే, 15కే పరుగు పందెంలో స్రవంతి మెడల్స్ సాధించిందని పేర్కొన్నారు. అండర్ - 14 విభాగం వాలీబాల్ పోటీల్లో స్రవంతి, సాయి లిఖిత, షమీనా, సాయిప్రియ, వైష్ణవి, అనూష, మౌనిక ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ఆయన వెల్లడించారు. అలాగే రాష్ట్రస్థాయి పోటీలకు అండర్ - 14 వాలీబాల్ పోటీలకు సాయిప్రియ, సమంత, అనూష, కళావతి, కబడ్డీ పోటీలకు సానియా, భారతి, అండర్-19 విభాగంలో మమత (ఖోఖో), గాయిత్రి, వాణి, కృష్ణవేణి ఎంపి కైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు స్రవంతి ఎంపికైందని పేర్కొన్నారు. పుల్లూరు పాఠశాల/ కళాశాల నుంచే 13 మంది విద్యార్థినులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషమన్నారు. ఈ సందర్భంగా పీడీ అనురాధతోపాటు విద్యార్థినులను ప్రిన్సిపాల్ అభినందించారు.

ఉమ్మడి జిల్లా స్థాయి పోట